A1TV NEWS

నేటి ఆంధ్రప్రగతి

APTEL 2023/16425

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి
నూతనంగా ప్రారంభించబడి అత్యంత ప్రజాదరణ
పొందుతున్న తెలుగు దినపత్రిక ఆంధ్రప్రగతిలో పనిచేసేందుకు
ఉత్సాహవంతులైన పాత్రికేయులను ఆహ్వానిస్తున్నాము.
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు,
మండల రిపోర్టర్లు కావలెను. (కొత్తవారికి అవకాశం కల్పించబడును)
సెల్: 8121133006
9494220260
ప్రతి అక్షరం ప్రజాహితం ఆంధ్రప్రగతి తెలుగు దినపత్రిక

సంచిక :01 సంపుటి : 180 గురువారం 01 ఫిబ్రవరి 2024 పేజీలు 4. వేల :4 /

## ఐ ప్యాక్ మూడో సర్వేలోనూ..

# టిడిపి జనసేన అధికారం




. ఆంధ్ర ప్రగతి అమరావతి జనవరి 31:

ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్ చేపట్టిన మూడో తాజా సర్వే లీక్ అయినట్లుగా తెలుస్తోంది. రెండు సర్వేల్లో వైసీపీకి ఓటమి తప్పదని చెప్పిన ఐప్యాక్ సర్వే తాజాగా చేపట్టిన మూడో సర్వేలో కూడా ఓటమి తప్పదని తేల్చేసిందనిసమాచారం.టీడీపీ-జనసేన కూటమికి-143, వైసీపీకి-32 వస్తాయని నిర్ధారించింది, వైఎస్ షర్మిల రాకతో ఏపీ రాజకీయాల్లో ఒక్కసారిగా సీన్ మారిందంటూ రిపోర్ట్ బహిర్గతమైంది. వైఎస్ షర్మిల ఏపీ కాంగ్రెస్ పగ్గాలు చేపట్టిన తర్వాత రాజకీయ సమీకరణాలు వేగంగా మారాయడనంలో సందేహం లేదు. ప్రతి కార్యక్రమంలో జగన్‌ను ఉతికారేస్తుండడంతో టీడీపీ-జనసేన కూటమికి ప్లస్ పాయింట్‌గా మారింది. అదేవిధంగా వైసీపీ చేపట్టిన అభ్యర్థుల మార్పు చేర్పులు కూడా ఆ పార్టీకి మైనస్‌గా మారాయని రాజకీయ విశ్లేషకులు చర్చించుకుంటున్నారు.

ఏపీలో సార్వత్రిక ఎన్నికలకు సమయం దగ్గర పడుతుండడంతో వైసీపీ నేతల్లో ఆందోళన మొదలైంది. దాదాపు ఏడాదిన్నర నుంచి వివిధ రకాల ప్రైవేటు సంస్థలతో పాటు ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్ (పీకే) చేపట్టిన ఐప్యాక్ సంస్థ సర్వే నిర్వహించింది. అందులో అధికార వైసీపీకి కొన్ని అనుకూల సర్వేలు రాగా, మరికొన్ని సంస్థలు టీడీపీకి మద్దతు పలికాయి. కానీ, తాజాగా ఐప్యాక్ మూడో సర్వేను లీక్ చేసింది.ఈ సారి టీడీపీ-జనసేన కూటమికి 143, వైసీపీకి-32 మించి సీట్లు వస్తాయని వెల్లడించింది. ఈ సర్వే సోషల్ మీడియాలో వైరల్ అవుతూ నేతలకు కంటిమీద కునుకు లేకుండా చేస్తోంది. సంక్షేమ పథకాలు జగన్‌ని కాపాడలేకపోతున్నాయని పీకే సర్వే తేల్చి చెప్పింది.చంద్రబాబు అరెస్టు, షర్మిల రాకతో మార్పు

ఏపీ రాజకీయాల్లో తమకు ఓటమి లేదని గర్వపడిన సీఎం జగన్ కు చంద్రబాబు అరెస్టుతో ప్రజల్లో సానుభూతి పెరిగింది. వీటికి తోడు జగన్ ఇచ్చిన హామీలు అమలు చేయకపోవడం, జాబ్ క్యాలెండర్ వదలకపోవడం, పెరిగిన నిరుద్యోగం, పరిశ్రమలు లేకపోవడం, ఉద్యోగుల పట్ల అవలంభిస్తోన్న విధానాలు జగన్‌కు వ్యతిరేకతను తెచ్చిపెట్టాయి. ప్రత్యేకించి వైఎస్ షర్మిల ఏపీ కాంగ్రెస్ పగ్గాలు చేపట్టిన నాటి నుంచి రాజకీయ సమీకరణాలు మరింత మారిపోయాయని సర్వేలో వెల్లడైంది.చంద్రబాబు అరెస్టు, షర్మిల రాకతో మార్పు

ఏపీ రాజకీయాల్లో తమకు ఓటమి లేదని గర్వపడిన సీఎం జగన్ కు చంద్రబాబు అరెస్టుతో ప్రజల్లో సానుభూతి పెరిగింది. వీటికి తోడు జగన్ ఇచ్చిన హామీలు అమలు చేయకపోవడం, జాబ్ క్యాలెండర్ వదలకపోవడం, పెరిగిన నిరుద్యోగం, పరిశ్రమలు లేకపోవడం, ఉద్యోగుల పట్ల అవలంభిస్తోన్న విధానాలు జగన్‌కు వ్యతిరేకతను తెచ్చిపెట్టాయి. ప్రత్యేకించి వైఎస్ షర్మిల ఏపీ కాంగ్రెస్ పగ్గాలు చేపట్టిన నాటి నుంచి రాజకీయ సమీకరణాలు మరింత మారిపోయాయని సర్వేలో వెల్లడైంది.ఐప్యాక్ సర్వేలో తేలిందేమిటంటే..

ప్రశాంత్ కిశోర్ ఐప్యాక్ సర్వేను ఆ సంస్థ ప్రతినిదులు మూడు పర్యాయాలు లీక్ చేశారు. మొదటి సర్వే 2023 ఆగస్టులో లీక్ చేశారు. ఆ సర్వేలో వైసీపీకి 35 నుంచి 50 సీట్లకు మించి రావని చెప్పింది. 2023 నవంబర్ నెలలో రెండో సర్వేను లీక్ చేసింది. ఆ సర్వేలో టీడీపీ-జనసేన కూటమికి-144 సీట్లు, వైసీపీకి-31 సీట్లు వస్తాయని చెప్పింది. రెండు రోజుల క్రితం ఐప్యాక్ సర్వేను లీక్ చేసింది. ఈ సర్వే సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. అందులో జిల్లాల వారీగా చూసుకుంటే

శ్రీకాకుళం జిల్లాలో 10 స్థానాలకు టీడీపీ-జనసేనకు-9, వైసీపీకి-1,విజయనగరం జిల్లాలో 9 స్థానాలకు టీడీపీ-జనసేనకు 6, వైసీపీకి 3,విశాఖ జిల్లాలో 15 స్థానాల్లో టీడీపీ-జనసేనకు-13, వైసీపీకి-2 వస్తాయని వెల్లడించింది.అదేవిధంగా తూర్పు గోదావరి జిల్లాలో19 స్థానాల్లో టీడీపీ జనసేనకు 17, వైసీపీకి 2, పశ్చిమ గోదావరి 15 స్థానాల్లో టీడీపీ-జనసేనకు 14, వైసీపీకి 1,కృష్ణా జిల్లాలో 16 స్థానాల్లో టీడీపీ-జనసేనకు 14, వైసీపీకి 2,గుంటూరు జిల్లాలో 17 స్థానాలకు టీడీపీ-జనసేనకు 16, వైసీపీకి 1,ప్రకాశం జిల్లాలో 12 స్థానాలకు టీడీపీ-జనసేనకు 10, వైసీపీకి 2,నెల్లూరు జిల్లాలో 10 స్థానాలకు టీడీపీ, జనసేనకు 7, వైసీపీకి 3,చిత్తూరు జిల్లాలో 14 స్థానాల్లో టీడీపీ-జనసేనకు 10, వైసీపీకి 4,కర్నూలు జిల్లా 14 స్థానాల్లో టీడీపీ-జనసేనకు 10, వైసీపీకి-4,అనంతపురం జిల్లా 14 స్థానాల్లో టీడీపీ-జనసేనకు 12, వైసీపీకి 2,కడప జిల్లా 10 స్థానాల్లో టీడీపీ-జనసేనకు 5, వైసీపీకి 5 స్థానాలు వస్తాయని పేర్కొంది

## నేడు శ్రీశైలం మల్లన్నను దర్శించనున్న లోకేష్.



ఆంధ్ర ప్రగతి అమరావతి జనవరి 31: తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ గురువారం ప్రముఖ శైవక్షేత్రం శ్రీశైలం దేవస్థానాన్ని సందర్శించనున్నారు. ఉదయం 7.30 గంటలకు హైదరాబాద్ లోని నివాసం నుంచి లోకేష్ బయలుదేరనున్న లోకేష్.

9గంటలకు శ్రీశైలం మండలం సున్నిపెంట చేరుకుంటారు.

అక్కడనుంచి బయలుదేరి 9.30గంటలకు సాక్షిగణపతి ఆలయాన్ని సందర్శిస్తారు. 9.40కి శ్రీశైలం ఆలయానికి చేరుకుంటారు. అక్కడ శ్రీభ్రమరాంబికా మల్లికార్జునస్వామిని దర్శించుకొని స్వామివారి పూజల్లో పాల్గొంటారు.

10.30కి అక్కడనుంచి బయలుదేరి సున్నిపెంట చేరుకొని, అనంతరం హైదరాబాద్ బయలుదేరి వెళతారు.

## వైసీపీ పై విమర్శలు ఎఫెక్ట్..

### షర్మిల భద్రత కుదింపు.!



ఆంధ్ర ప్రగతి అమరావతి జనవరి 31: ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల... సీఎం జగన్, వైసీపీ లక్ష్యంగా విమర్శలు చేస్తున్నారు. వైఎస్ఆర్ ఆశయాలకు సీఎం జగన్ తూట్లు పొడుతున్నారని, ఇప్పుడున్న జగన్ అసలు తన అన్నే కాదని ఘాటైన విమర్శలు చేస్తున్నారు.దీంతో వైఎస్ షర్మిలను వైసీపీ శ్రేణులూ టర్గెట్ చేశారు. సోషల్ మీడియా వేదికగా విమర్శలు చేస్తున్నాయి. ఇక వైసీపీ నేతలతో తమదైన శైలి విమర్శలు చేస్తున్నారు. ఏపీలో ఎన్నికల సమీపిస్తుండడంతో రాజకీయ పరిణామాలు మారుతున్నాయి. ఈ తరుణంలో షర్మిల సెక్యూరిటీని ప్రభుత్వం తగ్గించిందన్న ఆరోపణలు వస్తున్నాయి. వైసీపీ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా షర్మిల సెక్యూరిటీని తగ్గించిందని ఏపీ కాంగ్రెస్ నేతలు ఆరోపించారు. షర్మిలకు తొలుత 4o4 గా ఉండే భద్రతను ఆ తర్వాత 2o2కు తగ్గించారని, తాజాగా ఆ భద్రతను 1o1 కు తగ్గించారని కాంగ్రెస్ నేతలు మండిపడుతున్నారు.

తన భద్రత పెంచాలని జనవరి 22న డీజీపీకి వైఎస్ షర్మిల లేఖ రాశారు. అయినప్పటికీ డీజీపీ స్పందించలేదని ఏఐసీసీ నేత రఘువీరారెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. భద్రత తగ్గించడంపై ఆయన ఎక్స్ వేదికగా పోస్టు చేశారు. ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలకు ముందు 4o4 సెక్యూరిటీ ఉండగా ఇప్పుడు 1o1కు తగ్గించినారన్నారు. కార్యకర్తల సమావేశాల నిమ్మిత్తం రాష్ట్ర వ్యాప్తంగా షర్మిల పర్యటిస్తున్నారని, ఎన్నికల తరుణంలో ప్రస్తుత రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో భద్రత తగ్గించడం సరికాదన్నారు. కాబట్టి అత్యవసరంగా షర్మిలకు 4o4 సెక్యూరిటీ, ఎస్కార్ట్ వాహన సౌకర్యం కల్పించాలని రఘువీరారెడ్డి డీజీపీని కోరారు. ఏపీ కాంగ్రెస్ నేతలకు దిల్లీ నుంచి పిలుపు వచ్చింది. నేడు రాత్రికి ముఖ్య నేతలు దిల్లీ చేరుకోనున్నారు. ఫిబ్రవరి 2న ఏఐసీసీ ప్రతినిధులతో ఏపీ కాంగ్రెస్ నేతలు భేటీ కానున్నారు. రాష్ట్ర విభజన సమయంలో ఇచ్చిన హామీల అమలు, ఏపీలో తాజా రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో కేంద్రం జోక్యం చేసుకోవాల్సిన అంశాలపై జాతీయ స్థాయి నేతలకు షర్మిల వివరించనున్నారు. గత నాలుగున్నరేళ్లుగా ఏపీలో నెలకొన్న పరిస్థితులను జాతీయ నేతలకు షర్మిల వివరించనున్నారు. ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, సీతారాం ఏచూరి సహా విపక్ష నేతలను ఏపీ కాంగ్రెస్ నేతలు కలవనున్నారు. వైసీపీ ప్రభుత్వ తీరుకు నిరసనగా, ఏపీ ప్రత్యేక హెూదా డిమాండ్‌తో వచ్చే నెల 2న దిల్లీలోని జంతర్ మంతర్‌లో వైఎస్ షర్మిల, కాంగ్రెస్ నేతలు దీక్ష చేపట్టనున్నారు.

ఏపీ రాజకీయాల్లో యాక్టివ్ అయిన షర్మిలకు భద్రత పెంచాలని ఆ పార్టీ నేతలతో పాటు టీడీపీ నేతలు కూడా కోరుతున్నారు. షర్మిలకు ప్రాణహాని ఉందని టీడీపీ సీనియర్ నాయకుడు అయ్యన్నపాత్రుడు సంచలన వ్యాఖ్యలు చేశారు. షర్మిలకు భద్రత పెంచాలంటూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఆస్తుల విషయంలో సీఎం జగన్ కు తల్లి, చెల్లి, బాబాయ్ అని తేడా ఏం లేదన్నారు. రాజకీయంగా షర్మిలను ఎదుర్కోలేక అంతమొందించినా ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదని అయ్యన్న పాత్రుడు తీవ్ర వ్యాఖ్యలు చేశారు. షర్మిలకు వైఎస్ఆర్ ఇచ్చిన ఆస్తులలో వాటాను పంచకుండా సీఎం జగన్ ఆపుతున్నారని ఆరోపించారు. షర్మిల అంటే వైఎస్ఆర్ చాలా ఇష్టమని, అందుకే ఆస్తిలో వాటా రాశారన్నారు. ఆ ఆస్తిని షర్మిలకు చెందకుండా సీఎం జగన్ అడ్డుకుంటున్నారని అయ్యన్న ఆరోపించారు

## బిజెపికి వైసీపీ

# బంపర్ ఆఫర్..!!



ఆంధ్ర ప్రగతి అమరావతి జనవరి 31: ఏపీలో పొత్తుల లెక్కలు తేలడం లేదు. టిడిపి, జనసేన మధ్య సీట్ల సర్దుబాటు ప్రక్రియ ప్రారంభమైంది. బిజెపి నిర్ణయం ఏమిటి అన్నది తెలియడం లేదు.ఎట్టి పరిస్థితుల్లో బిజెపి ఆ రెండు పార్టీలతో కలవకూడదు అన్నది జగన్ లక్ష్యం. అయితే మారిన రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో టిడిపి, జనసేన సైతం అదే అభిప్రాయంతో ఉన్నాయి. బిజెపి ఒంటరిగా పోటీ చేస్తూనే తమతో సఖ్యత గా ఉండాలని ఆ రెండు పార్టీలు కోరుకుంటున్నాయి. అయితే బిజెపి ఏ విషయం తేల్చడం లేదు. ఏపీ బీజేపీ నేతల్లో ఒక వర్గం పొత్తును కోరుతోంది.. మరో వర్గం పొత్తును వ్యతిరేకిస్తోంది. ఈ సమయంలో బిజెపి ఎలాంటి నిర్ణయం తీసుకున్నా.. తమపై ప్రతికూలత వస్తుందని జగన్ భయపడుతున్నారు. అందుకే బిజెపి కోసం కొత్త రకాల ప్రయత్నాలు మొదలుపెట్టారు.

గత ఐదు సంవత్సరాలుగా బిజెపితో జగన్ సఖ్యతగా ఉన్నారు. రాజకీయంగా ఇచ్చిపుచ్చుకుంటున్నారు. బిజెపిని నేరుగా స్నేహితుడిగా ఒప్పుకోవడం లేదు. అదే జరిగితే తనకు బలమైన మద్దతుదారులైన మైనారిటీ ఓట్లను దూరం చేసుకుంటాను అన్న ఆందోళన జగన్ ను వెంటాడుతుంది. అదే సమయంలో జగన్ ను బిజెపి సైతం నమ్మడం లేదు. ఎక్కడ కాంగ్రెస్ పార్టీకి దగ్గరవుతారోనన్న అనుమానం వారిలో ఉంది. జగన్ కు తమ అవసరం ఉంది కాబట్టి ఆయన తమతో ఉన్నాడని.. ఒకవేళ తేడా కొడితే ఎదురు తిరుగుతారని బిజెపి అంచనా వేస్తోంది. అయితే మారిన బిజెపి స్ట్రాటజీని చూసి జగన్ భయపడుతున్నారు. ఆ పార్టీకి ఓపెన్ ఆఫర్ ఇస్తున్నారు. టిడిపి, జనసేన కూటమి వైపు వెళ్లకుండా ఉండేందుకు నియంత్రిస్తున్నారు. ఇందుకు రాజ్యసభ సీటు ఇస్తానని ఆఫర్ ఇచ్చినట్లు తెలుస్తోంది. దానికోసం చర్చించేందుకు ఢిల్లీ వెళ్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. అయితే ఇంతవరకు హెూం మంత్రి అమిత్ షా అపాయింట్మెంట్ దొరకలేదని తెలుస్తోంది.

నిన్నటి వరకు బిజెపి తమతో కలిసి రావాలని చంద్రబాబు కోరుకోవడం వాస్తవం. బిజెపిని కూటమిలోకి తెస్తానని పవన్ చెప్పడం కూడా నిజం. అయితే బిజెపి కూటమిలోకి వచ్చే కంటే.. తమతో సామరస్యంగా ఉండాలని ఆ ఇద్దరు నేతలు కోరుకుంటున్నారు. ఎన్నికల అనంతరం బిజెపికి అన్ని విధాల సహకారం అందిస్తామని హామీ ఇస్తున్నారు. అంతవరకు బిజెపి న్యూట్రల్ గా ఉండాలని కోరుతున్నారు. ఎన్నికల నిర్వహణలో వైసీపీకి సహకారం అందించకూడదని మెలిక పెడుతున్నారు. అయితే బిజెపి ఎటువైపు మొగ్గు చూపుతోందా? అన్నది తెలియాల్సి ఉంది. అయితే బిజెపితో కలిసేందుకు ఏ పార్టీ కూడా మొగ్గు చూపకపోవడం కాషాయ దళంలో ఒక రకమైన ఆందోళన కనిపిస్తోంది.

ఒకవేళ జగన్ ఆఫర్ ను బిజెపి ఒప్పుకుంటే మాత్రం.. టిడిపి, జనసేన నెత్తిన పాలు పోసినట్టే. బిజెపి, వైసిపి ఒక్కటేనని ఏపీ ప్రజలను నమ్మించవచ్చు. విభజన హామీల పాపాన్ని ఆ రెండు పార్టీలపై నెట్టవచ్చు. అదే జరిగితే మైనారిటీలు, బిజెపి వ్యతిరేకవర్గాలు వైసీపీకి దూరమవుతాయి. అప్పుడు పరిస్థితి ఉభయతారకంగా ఉంటుంది. అయితే ఇప్పటికే రాజ్యసభలో స్పష్టమైన మెజారిటీ ఉన్న బిజెపి.. వైసీపీ ఇచ్చే ఆఫర్ కు మొగ్గు చూపుతోందా? లేదా? అన్నది తెలియాల్సి ఉంది. ఒకవేళ అమిత్ షా అపాయింట్మెంట్ ఇవ్వకపోతే మాత్రం.. బిజెపి జగన్ విషయంలో కఠినంగా ఉన్నట్టే. ఒకవేళ అపాయింట్మెంట్ ఇచ్చి.. బిజెపికి దగ్గరగా ఉండే పారిశ్రామిక దిగ్గజాలకు రాజ్యసభ సీటు ఇస్తే మాత్రం వైసీపీ వైపు మొగ్గుచూపినట్టే! మరి ఏం జరుగుతుందో చూడాలి.

# చేతనైతే సేవాకార్యక్రమాలను చేయండి....
# చేసే వారిని విమర్శించకండి.

## -ఎమ్మెల్యే శిల్పారవిరెడ్డి

ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 31:
శిల్పా సేవాసమితి ఆద్వర్యంలో గత 25 సంవత్సరాల నుండి నిరంతరాయంగా ప్రజలకు సేవాకార్యక్రమాలను చేపడుతున్నామని, చేతనైతే సేవాకార్యక్రమాలను చేయాలేగాని చేసే వారిని వమర్శించడం ఎంత వరకు సబబో చెప్పాలన్నారు. శిల్పా మహిళా సహకార్ బ్యాంక్ ద్వారా 185 మంది పేదింటి అక్కాచెల్లెమ్మలకు 25 లక్షల65వేల రూపాయాల రుణాలను ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే శిల్పారవిరెడ్డి, బ్యాంక్ చైర్మన్ నాగినిరవిసింగారెడ్డి చేతులమీదుగా అందజేయడం జరిగింది. అలాగే స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ నందు శిక్షణ పొందిన మహిళలకు ప్రశంసాపత్రాలను వారు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... తన తండ్రి మాజీ మంత్రి శిల్పామోహన్రెడ్డి చిన్న స్థాయి నుండి కష్టాల నుండి వచ్చిన వారని, అటువంటి వారికి పేదల కష్టాలు తెలుసని అన్నారు. అందువల్లనే తన వంతుగా శిల్పాసేవాసమితిని స్థాపించి 25 సంవత్సరాలుగా నిరంతరాయంగా సేవాకార్యక్రమాలను చేపడుతున్నామన్నారు. తమ సేవాకార్యక్రమాలను విమర్శించే కోటీశ్వరులు, నవాబులు, ఆర్థికంగా ఉన్నత స్థితిలో ఉన్నవారు పేదల కోసవ చిల్లిగవ్వకూడా వెచ్చించరని, ఎటువంటి లాభాపేక్షలేకుండా తాము సేవకార్యక్రమాలు చేస్తుంటే విమర్శించడం ఎంతవరకు సబబో వారే చెప్పాలన్నారు.. కరోనా కాలంలో ప్రజలు కష్టాలు పడుతుంటే ప్రజల మధ్య ఉంటూ వారికి సేవలను అందిస్తూ భరోసాగా ఉన్నామన్నారు. తమను పమర్శించే వీరంతా కరోనా కాలంలో ఎక్కడ దాక్కున్నారో చెప్పాలన్నారు. కష్టాల్లో ఉన్నప్పుడు సాయం చేసిన వారిని ఎన్నడు మరచిపోరాదని, కష్టాలలో ఉన్నప్పుడు కాకుండా బాగా ఉన్నప్పుడు



వచ్చి పలుకరించే వారిని జీవితంలో నమ్మవద్దన్నారు. ఎవరు ఎన్ని విమర్శలు చేసినా మాసేవాకార్యక్రమాలు ఆగవని అవి కొనసాగుతుంటాయన్నారు. రానున్న ఎన్నికల్లో తనకు ఓట్లు వేసి గెలిపించాలని, ఆశీర్వదించాలని కోరారు. భవిషత్తులో మరింత సేవాకార్యక్రమాలను చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ మేనేజర్ హరిలీల, సిబ్బంది పాల్గొన్నారు.




# ఫిబ్రవరి 4 వరకు రా.. కదలిరా సభలకు విరామం.

ఆంధ్ర ప్రగతి అమరావతి జనవరి 31:
టీడీపీ అభ్యర్థుల ఎంపికపై అధినేత చంద్రబాబు కసరత్తు వేగవంతం చేశారు. ఇందులో భాగంగా... వచ్చే నెల 4 వరకూ రా.. కదలిరా సభలకు విరామం ప్రకటించారు. హైదరాబాద్ నివాసంలో అభ్యర్థుల ఎంపిక, సీట్ల సర్దుబాటుపై కసరత్తు చేస్తున్నారు. ఇవాళ లేదా రేపు చంద్రబాబు–పవన్ భేటీ కానున్నారు. ఒకే స్థానంలో ఇరుపార్టీల అభ్యర్థులు బలంగా ఉన్న స్థానాలపై చర్చించి నిర్ణయం తీసుకోనున్నారు.మేనిఫెస్టోపై కూడా ఇరు పార్టీల అధ్యక్షులు తుది చర్చలు జరపనున్నారు. వచ్చే నెల మొదటి వారంలో చంద్రబాబు– పవన్ ఉమ్మడిగా అభ్యర్థులను ప్రకటించే ఛాన్స్ ఉంది. త్వరలోనే భారీ బహిరంగ సభలో మేనిఫెస్టో విడుదల చేసేలా ఏర్పాట్లు చేస్తున్నారు.

## ప్రతి ఉదయం ప్రజలతో మమేకమౌతున్న టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్.



ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 31:
"గతం గుర్తు చేసుకుందాం! మరల ఫరూక్ పాలన తెచ్చుకుందాం నంద్యాల ను అభివృద్ధి చేసుకుందాం అంటూ వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో తన తండ్రి మంత్రి టీడీపీ నంద్యాల ఇంచార్జ్ ఎన్.ఎమ్.డి ఫరూక్ గెలుపునకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరుతూ వీధి వీధిన వాడవాడలా ప్రచారం చేస్తూ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే చేసే సంక్షేమ పథకాలు వివరిస్తూ "బాబు ష్యూరిటీ భవిష్యత్తు కు గ్యారెంటీ" రిజిస్ట్రేషన్లు ఒక కొత్త వరవడి సృష్టిస్తూ పార్టీ అధిష్టానం మన్నలు పొందుతున్నారు టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.ఎమ్.డి ఫిరోజ్, ప్రతి ఉదయం ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ ప్రజా సమస్యలు వింటూ "చాయ్ పే చర్చ" కార్యక్రమం ద్వారా ప్రజలతో మమేకమౌతూ తండ్రి గెలుపు కోసం ముందుకు సాగుతున్నారు ఫిరోజ్. ఈ సందర్భంగా ఫిరోజ్ మాట్లాడుతూ.. నంద్యాల ప్రజల కోసం,ప్రగతి కోసం ప్రజా క్షేత్రంలోనే ఉంటామని తెలిపారు.

# విద్యార్థుల కడుపు కొడుతూన్న చింతామణిని వెంటనే సస్పెండ్ చెయ్యాలి.

## -భారత విద్యార్థి ఫెడరేషన్ నంద్యాల జిల్లా అధ్యక్షుడు డక్క కుమార్.

ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 31:
నంద్యాల జిల్లా ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఆఫీస్ కు ప్రతి వార్డెన్ 2వేలు, విద్యార్థులకు వచ్చే బెనిఫిట్స్ లో 60% ఇవ్వాల్సిందే ఇవ్వకపోతే వార్డెన్ల ను బెదిరించడం అదేవిదంగా ఏ సమస్య జరిగిన ఆర్థికం ఇస్తేనే అండగా ఉంట్టను లేకపోతె వైలెంట్ అవుతాను అని అనడం . ఇబ్బందులు పడుతూ భయాందోళన చెందుతున్న మహిళా వార్డెన్లు,నిజాయితీగా పనిచేస్తున్న వార్డెన్లు తీవ్ర భయాందోళనకు గురవుతన్నారు. ఒత్తిడి తట్టుకోలేక పోతున్నారు. ఇవ్వని వార్డెన్లపై అధికార జులుం చూపడం చింతామణి నైజం. నంద్యాల సోషల్ వెల్ఫేర్ హాస్టల్ వ్యవస్థను భ్రష్టు పట్టిస్తున్న డిడి చింతామణి ని టర్మినెట్ చేయాలనీ. సోషల్ వెల్ఫేర్ విద్యార్థులు అందరు కూడా కోరడం జరుగుతోంది. విద్యార్థులకు కడుపు నిప్పి నీ వృత్తిని నిజాయితీగా పాటించకుండా , పేద విద్యార్థుల ఆకలి బలి చెయ్యడం సిగ్గుగా లేదా అని ఎస్ఎఫ్ఐ గా అడుగుతున్నాం. వార్డెన్ల సమస్య వార్త వచ్చిన డి డి కి ఇవ్వవలసిందే అని వారు మండిపడ్డారు . విజిట్, సో కాజ్ నోటీస్ లతో బెదిరింపులు అదే డిడి చింతామణి , బహిర్గత చింతామణి గూడచరి 117 ,118 లతో సెటిల్మెంట్ పంచాయితీలు డివిజన్ లలో హల్చల్ గా ఈ గుడచరులు. వారి పనిని నిజాయితీగా నిర్వర్తిస్తూన్నారు. పేరుకే ప్రభుత్వ ఉద్యోగాలు విద్యార్థుల భవిష్యత్తూ మకు అనవసరం అన్నట్టుగా వ్యవహారం. డిడి చింతామణి ,ఆమె గుడచరుల ఆగడాలను , అక్రమాలను అరికట్టే అధికారులే లేరు. వార్డెన్లకు వార్డెన్లకు గొడవ పెడుతూ తమాషా చూస్తూ హాస్టల్ విద్యార్థులను ఇబ్బందులు పెడుతు, హాస్టల్ వ్యవస్థను బ్రష్టు పట్టిస్తున్న డిడి చింతామణి గారిని నంద్యాల నుండి సాగనంపాలి.
ఎన్ని సార్లు కంప్లైంట్ ఇచ్చిన డిడి చింతామణి కి ఇచ్చిన డబ్బులు వాటి వివరాలను ఆధారాలతో చూపించి కలెక్టర్ కి ఫిర్యాదు చేసిన చర్యలు తీసుకోకపోవడంలో ఏమిటి.
నంద్యాల జిల్లా సోషల్ వెల్ఫేర్ హాస్టల్ వ్యవస్థను బ్రష్టు పట్టిస్తూ,సక్రమంగా విధులు నిర్వహిస్తూ,నిరంతరం విద్యార్థులకు అందుబాటులో ఉంటూ నిజాయితీగా పని చేస్తున్న వార్డెన్లను డబ్బులు ఇవ్వలేదని ఇబ్బందులకు గురి చేస్తూ,వార్డెన్లకు సోకాస్ నోటీసులు,మెమోల పేరుతో లక్షలకు లక్షలు వసూలు చేస్తూ, డిడి చింతామణి చేసినటువంటి అవినీతి అక్రమాలను,తప్పులను కప్పిపుచ్చుకోవడానికి రాష్ట్రస్థాయి అధికారులకు వార్డెన్లు డి డి అవినీతిని ప్రశ్నించినందుకు నాపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని తప్పుడు రిపోర్ట్ అందిస్తూ, తాను చేసిన తప్పులకు బాధ్యత వహించకుండా నిరంతరం విద్యార్థులకు అందుబాటులో ఉండే వార్డెన్లపై అసత్య ఆరోపణలు చేస్తున్న డి డి చింతామణి.తనకు అనుకూలంగా ఉన్న వార్డెన్లతో వార్డెన్లను బెదిరించి తనకు అనుకూలంగా సంతకాలు సేకరిస్తున్న వైనంలో %ణణ% గారి ప్రవర్తన ఉంది.అంతేకాకుండా మాకు వివిధ రకాల షోకాజు నోటీసుల పేరుతో ఇబ్బందులకు గురి చేస్తూ, మా దగ్గర నుండి లక్షల లక్షలు దండుకొని కూడా మళ్ళీ మమ్మల్ని ఇబ్బందులు పెడుతున్నారని డిడి చింతామణి వ్యవహారాన్ని బయటపెట్టినటువంటి వార్డెన్లపై నేరుగా హాస్టల్ విసిట్ చేస్తూ, విద్యార్థులను బెదిరింపులకు గురిచేస్తూ




కాళీ పేపర్ల పైన విద్యార్థులతో , వర్డెన్లతో సంతకాలు చేయించుకుంటూ వార్డెన్లను ఇబ్బందులకు గురి చేస్తున్నారని నేరుగా వార్డెన్ లే కలెక్టర్ గారికి డిడి చింతామణి పైన పిర్యాదు చేసినటువంటి సందర్భం జరిగి ఇప్పటికీ నాలుగైదు రోజులు గడుస్తున్నా జిల్లా కలెక్టర్ ఎందుకు స్పందించలేదని వారు ప్రశ్నించారు. డిడి చింతామణి ద్వారా లక్షలకు లక్షలు డబ్బులు పోగొట్టుకొని మానసికంగా ఇబ్బందులు పడుతూ, బాధింపబడ్డ బాధిత వార్డెన్లకు కాపాడుకోవాలని అదేవిదంగా గుడచారులు వార్డెన్ ఉమాదేవిని , కోటిరెడ్డిని సస్పెండ్ చేసేంతవరకు ఉద్యమానికి సిద్ధమవుతామని వారు హెచ్చరించారు.

# గ్రామాలలో ముస్లింలకు స్మశానవాటికలు ఏర్పాటు చేయాలి.



ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 31:
గ్రామాలలో ముస్లింల లో స్మశాన వాటికలు ఏర్పాటు చేసి, వాటిని పరిరక్షించాలని ముస్లిం హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి ఎస్ఎండి యూనుస్ రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేయడం జరిగింది. గ్రామాలలో ముస్లిం మైనార్టీల స్మశాన వాటికలు అన్యాక్రాంతమయ్యాయి వాటిని తిరిగి స్వాధీనం చేయడానికి చర్యలు తీసుకోవడమే కాకుండా స్మశాన వాటికలు లేని పట్టణాలు గ్రామాలలో వాటిని ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం భూమిని కేటాయించాల్సిన అవసరం ఉంది.ముస్లింల స్మశాన వాటికలు ఆక్రమించుకొని గ్రామాలలో మరణాలు సంభవించిన చోట కబ్జాదారులు అంత్యక్రియలు చేయనివ్వడం లేదు దీనిని కొన్ని చోట్ల రాజకీయం చేసే హిందూ ముస్లిం ల మధ్య గలాటాలు సృష్టించడానికి ప్రయత్నం చేస్తున్నారు. అలాగే మైనార్టీ సంక్షేమ శాఖ మైనారిటీ ఫైనాన్స్ కమిషన్ వర్క్ బోర్డు. రాష్ట్ర జిల్లా ప్రభుత్వ కార్యాలయాలలో సిబ్బంది కొరత ఉంది సిబ్బందిని పూర్తిస్థాయిగా నియమించి మైనార్టీ ప్రజల పనులు. త్వరగా ఏ విధంగా ప్రభుత్వ లక్ష్యాలు త్వరగా పూర్తయి విధంగా చర్యలు తీసుకోవాల్సిన అవసరం రాష్ట్ర ప్రభుత్వం పైన ఉంది హజ్ యాత్రకు వెళ్లే ముస్లిం మైనారిటీల రాయితీలను పునరుద్ధరించాల్సిన అవసరం ఉంది.షాదీ ముబారక్ పథకంలో పదవ తరగతి చదువుకున్న వధూవరులకే ఈ పథకం అన్న నిబంధన ఎత్తివేయాలి నిరుపేదలు పదవ తరగతి వరకు ఎక్కడ చదువుకుంటారువధూవరులలో ఎవరో ఒక్కరే చదువుకొని ఉంటారు. మరికొందరు అసలు చదువుకొని ఉండరు. మరికొందరు చదువుకున్న పదో తరగతి ఫెయిల్ అయి ఉంటారు. ఇలాంటివన్నీ పేద ప్రజలలోనే జరుగుతాయి కాబట్టి పేద ప్రజలను ఆదుకోవాలని ఉద్దేశం ప్రభుత్వానికి ఉంటే. ఈ నిబంధనలను ఎత్తివేయాలని. కోరుతున్నాం అన్నారు.

# ఫలించిన జగన్ వ్యూహం..

## మెత్తబడ్డ బాలినేని.!

ఆంధ్ర ప్రగతి అమరావతి జనవరి 31:
ఒంగోలు లోక్ సభ వైసీపీ అభ్యర్థిత్వం సిట్టింగ్ ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డికి ఖరారు చేయాలని పట్టుబడుతూ వచ్చిన మాజీ మంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి చివరకు మెత్తబడ్డారు.గత రెండు రోజులుగా విజయవాడలోనే ఉండి అధిష్టానంతో చర్చలు జరిపారు. అయితే అధిష్టానం పెద్దలతో బాలినేని జరిపిన చర్చల్లో ఫలితం లభించలేదు. మాగుంటకు టికెట్ ఇచ్చేది లేదని బాలినేనికి వైసీపీ పెద్దలు తెగేసి చెప్పారు.
చెవిరెడ్డి భాస్కరరెడ్డి పేరు ఒంగోలు లోక్ సభకు ఖరారు చేసినట్లుగా వైసీపీలో ప్రచారం జరుగుతోంది. ఒంగోలు లోక్ సభ విషయంలో బాలినేని మరో ప్రతిపాదనలు తెరపైకి తెచ్చినా పార్టీ ససేమిరా అన్నట్లుగా తెలుస్తోంది. వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత దాదాపు మూడేళ్ల పాటు జిల్లాలో అన్ని తానే అన్నట్లుగా చక్రం తిప్పిన బాలినేని కి ఆ తర్వాత ప్రాధాన్యత తగ్గడంతో కొంత అసంతృప్తి వ్యక్తం చేస్తూ వచ్చారు. పార్టీ మారతారంటూ కూడా ప్రచారం జరిగింది. అయితే ఆ వార్తలను ఆయన ఖండించారు. అయిదు సార్లు ఎమ్మెల్యేగా, రెండు సార్లు మంత్రిగా బాధ్యతలు నిర్వహించిన బాలినేని ..సీఎం దగ్గరి బంధువు అయినప్పటికీ పార్టీలో మాట చెల్లుబాటు కాకపోవడంతో పలు మార్లు అలిగి హైదరాబాద్ కూడా వెళ్లారని టాక్ నడిచింది. అయితే బాలినేని కోరిక మేరకు ఒంగోలులో 25వేల మంది పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు గానూ అవసరమైన నిధులను సీఎం జగన్ ఇటీవల విడుదల చేశారు. దీంతో బాలినేని సరిపెట్టుకోవాల్సి వచ్చింది.
విజయవాడ నుండి ఒంగోలు చేరుకున్న బాలినేని మీడియాతో మాట్లాడారు. ఒంగోలులో 25 వేల మంది పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వడమే తనకు ముఖ్యమని తెలిపారు. ఎంపీ అభ్యర్థిగా మాగుంట అయితే పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ఇతర అసెంబ్లీ సిగ్మెంట్ లలో బాగుంటుందనే తాను పోరాటం చేశానన్నారు. మిగిలిన నియోజకవర్గాల్లోని అభ్యర్థులు మాగుంట విషయంలో పట్టీపట్టనట్లు ఉన్నారనీ, వాళ్లకు లేని బాధ తనకు ఎందుకు అని ప్రశ్నించారు.
ఇక పార్టీ హైకమాండ్ ఏమి చెబితే అదే చేస్తానని వెల్లడించారు బాలినేని. మాగుంట టికెట్ విషయంలో పట్టుబడితే తాను పార్టీ మారుతానంటూ దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. ఎంపీ అభ్యర్థిగా ఎవరు వచ్చినా తనకు అభ్యంతరం లేదనీ, ఒంగోలులో తన



గెలుపును తాను చూసుకుంటానని బాలినేని తేల్చి చెప్పారు. బాలినేని ప్రయత్నాలు ఫెయిల్ అవ్వడంతో ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి ఎటువంటి నిర్ణయం తీసుకుంటారు అనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.
తొలి నుండి కాంగ్రెస్ కుటుంబానికి చెందిన మాగుంట రాష్ట్ర విభజన తర్వాత టీడీపీలో చేరారు. 2014 ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థి వైవీ సుబ్బారెడ్డి చేతిలో కేవలం 15వేల ఓట్ల తేడాతో ఓటమి పాలైయ్యారు. 2019 ఎన్నికలకు ముందు వైసీపీలో చేరి మూడో సారి ఎంపీగా గెలిచారు. అయితే ఇప్పుడు కాంగ్రెస్ పార్టీలో చేరతారా లేక మరల టీడీపీలోకి వెళతారా

# వైసీపీలో చేరిన మాజీ మంత్రి రావెల.



ఆంధ్ర ప్రగతి అమరావతి జనవరి 31
మాజీ మంత్రి రావెల కిశోర్ బాబు వైసీపీలో చేరారు. ఈ మేరకు ఆయనకు కండువా కప్పి సీఎం జగన్ పార్టీలోకి ఆహ్వానించారు.వైసీపీలో చేరిన తరువాత మాజీ మంత్రి రావెల మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. వైసీపీలో చేరడం ఆనందంగా ఉందన్న ఆయన సీఎం జగన్ పాలనలోనే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతోందని తెలిపారు. రాష్ట్రంలో రాజకీయ, ఆర్థిక, సామాజిక అసమానతలు పోవాలని,
పేద బడుగు, బలహీన వర్గాలకు సాధికారతే ధ్యేయంగా సీఎం జగన్ పని చేస్తున్నారని కొనియాడారు. అంబేద్కర్ ఆశయాలను జగన్ సాకారం చేస్తున్నారని చెప్పారు. ఎక్కడా లేని విధంగా దళారులు లేకుండా, లంచాలకు తావు లేకుండా ప్రభుత్వ సంక్షేమ పథకాలు నేరుగా ప్రజలకు అందిస్తున్నారని తెలిపారు. అయితే రావెల కిశోర్ బాబును వైసీపీ అధిష్టానం ప్రత్తిపాడు నియోజకవర్గ ఇంఛార్జ్ గా నియమించే అవకాశం ఉందని తెలుస్తోంది.

జి- లింగాపురంలో సచివాలయంలో

# సమయపాలన పాటించని అధికారులు

-పత్రికల్లో వచ్చిన భయపడేది ఏమీ లేదు. -పర్యవేక్షణ శూన్యం...

ఆంధ్ర ప్రగతి బండి ఆత్మకూరు జనవరి 31:
బండి ఆత్మకూరు మండలంలో చాలా గ్రామాలలోని సచివాలయంలో సమయపాలన పాటించడం లేదని ప్రజలు అవస్థలు పడుతున్నారని పత్రికల్లో కథనాలు వచ్చిన పట్టించుకునే నాధుడే లేకపోవడంతో సచివాలయంలో సమయపాలన పాటించడంలో అధికారులు అంతులేని నిర్లక్ష్యం పరదేశిస్తున్నారు. నిదర్శనం మండల పరిధిలోని లింగాపురం గ్రామంలో మూడు గంటల 30 నిమిషాలకే సచివాలయం తలుపులు వేసి అధికారులు వెళ్లిపోయిన వైనం చోటుచేసుకుంది. అధికారుల నిర్లక్ష్యం పై పత్రికలో గత రెండు రోజులుగా కథనాలు వస్తున్న పర్యవేక్షణ చేయవలసిన అధికారులు పట్టించుకోకపోవడం సిగ్గుచేటు. పత్రికల్లో వచ్చిన మేము భయపడేది లేదంటూ కొన్ని సచివాలయంలో సచివాలయ డి డి వో లు అంతులేని నిర్లక్ష్యం ప్రదర్శించడంపై ఆయా గ్రామాల ప్రజలు ఆగ్రహం




వ్యక్తం చేస్తున్నారు. జి లింగాపురం గ్రామంలో ఇప్పటికే చాలాసార్లు సచివాలయ సిబ్బంది సమయపాలన పాటించకపోవడం నాలుగు గంటలకే సిబ్బంది వెళ్లిపోవడంపై పత్రికల్లో పలు కథనాలు వచ్చిన పర్యవేక్షణ అధికారులు పట్టించుకోకపోవడం విడ్డూరం. ఇదే అదునుగా భావించిన కొన్ని గ్రామాల సచివాలయాల్లో సమయపాలన పాటించకపోగా నాలుగు గంటలకే ఇంటికి వెళ్ళిపోతున్న వైనం చోటు చేసుకుంటుంది. వివిధ పనుల నిమిత్తం వచ్చిన ప్రజలకు అధికారులు లేకపోవడంతో కాళీ కుర్చీలు దర్శనమిస్తున్నాయి. సచివాలయంలో సమయపాలనలేదని సచివాలయ తలుపులు మూసి వేసిన వైనాన్ని మండల స్థాయి అధికారులకు తెలియజేస్తే అప్పటికప్పుడు ఒకరు లేదా ఇద్దరు అధికారులు వచ్చి ఫోటోలు దిగుతున్న సందర్భాలు చోటుచేసుకుంటున్నాయి. ఈ విషయంపై మండల స్థాయి అధికారులు కూడా సమాచారం తెలిపిన చర్యలు తీసుకోకపోవడం ఏమిటో అర్థం కాని పరిస్థితి. ఇప్పటికైనా ఈ విషయంపై జిల్లా కలెక్టర్ దృష్టి సారించి సమయపాలన పాటించని అధికారులపై చర్యలు తీసుకోవాలని ఆయా గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# సీఎం జగన్ ఢిల్లీకి ఎందుకు వెళ్లారో తెలుసా..?

ఆంధ్ర ప్రగతి అమరావతి జనవరి 31: ఏపీ సీఎం జగన్ ఢిల్లీ ఎందుకు వెళ్తున్నారు? హోం మంత్రి అమిత్ షా అపాయింట్మెంట్ ఎందుకు కోరారు? రాజకీయ ప్రయోజనాల కోసం? లేకుంటే కేసుల విషయంలో మాట్లాడేందుకా?ఇది కాకుండా ఇతరత్రా కారణాలు ఏమైనా ఉన్నాయా? ఇప్పుడు ఏపీ పొలిటికల్ సర్కిల్లో ఇదే చర్చ నడుస్తోంది. ఎన్నికలకు పట్టుమని రెండు నెలల వ్యవధి కూడా లేదు. ఏ క్షణం అయినా ఎన్నికల షెడ్యూల్ ప్రకటించే అవకాశం ఉంది. సరిగ్గా ఇటువంటి సమయంలోనే జగన్ అమిత్ షాను కలిసేందుకు ప్రయత్నించడం ప్రాధాన్యత సంతరించుకుంది.

ఈ రెండు నెలల్లో కీలకమైన సంక్షేమ పథకాలు అమలు చేసి ప్రజల అభిమానాన్ని చూరగొనాలని జగన్ భావిస్తున్నారు. వాటితో పాటు ప్రభుత్వ భవనాల నిర్మాణాలకు సంబంధించి బిల్లులు, వైసిపి కిందిస్థాయి నేతలకు చెల్లించాల్సిన పెండింగ్ బకాయిలు.. ఇలా అన్నింటికీ భారీ మొత్తంలో నిధులు అవసరం. వైసీపీలో కిందిస్థాయి నేతలు సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలువంటి వాటిని నిర్మించారు. వీటితో పాటు రహదారులు, కాలువల నిర్మాణం చేపట్టారు. వీటన్నింటికీ వేల కోట్ల రూపాయల బిల్లులు పెండింగ్ లో ఉన్నాయి. వీటిని చెల్లించకుండా ఎన్నికలకు వెళ్తే ప్రతికూల ఫలితాలు వస్తాయని జగన్ భయపడుతున్నారు. అటు వైసీపీ ఎమ్మెల్యేలు సైతం పదేపదే బిల్లుల విషయమై జగన్ కు ఫిర్యాదు చేస్తున్నారు. దీంతో కేంద్ర ప్రభుత్వం నుంచి రుణ పరిమితి పెంచుకొని.. వివిధ పద్ధతుల ద్వారా నిధుల సేకరణకు జగన్ ఢిల్లీ బాట పడుతున్నట్లు తెలిసింది.

గత ఎన్నికలకు ముందు చంద్రబాబు ఇదే మాదిరిగా ఇబ్బందులు ఎదుర్కొన్నారు. 2019 ఎన్నికల ముందు నాటికి చాలామంది టిడిపి నాయకులు వివిధ అభివృద్ధి పనులు చేపట్టారు. నీరు చెట్టు వంటి పథకం ద్వారా చేపట్టిన పనులకు చంద్రబాబు బిల్లులు చెల్లించలేదు. మరోసారి తామే అధికారంలోకి వస్తాం అన్న ధీమాతో చెల్లింపుల విషయంలో జాప్యం చేశారు. కొంత చెల్లింపులు చేస్తామనగా ఎన్నికల నోటిఫికేషన్ వచ్చింది. దీంతో ఆ ప్రక్రియ నిలిచిపోయింది. ఎన్నికల్లో టిడిపికి ఓటమి ఎదురైంది. దీంతో బిల్లుల చెల్లింపు లేకుండా పోయింది. కోర్టులకు వెళ్ళినా.. రకరకాల కారణాలు చూపుతూ జగన్ సర్కార్ బిల్లులు చెల్లించలేదు. ఇప్పుడు అదే పరిస్థితి



వైసీపీ నేతలకు రాకుండా చూసేందుకే జగన్ ఢిల్లీ వెళుతున్నట్లు సమాచారం. ఏదో మూలంగా కేంద్రాన్ని ఒప్పించి నిధులు విడుదలకు జగన్ ప్రయత్నాలు చేస్తున్నారు. అందులో భాగంగానే అమిత్ షా అపాయింట్మెంట్ ను తీసుకున్నట్లు ప్రచారం జరుగుతుంది. అయితే ఎల్లో మీడియా మాత్రం రాజ్యసభ ఎన్నికలు, షర్మిల ఎంట్రీ, వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో సాయాన్ని ఇచ్చిపుచ్చుకోవడం వంటి కథనాలను వండి వార్చుతోంది. కానీ అసలు విషయం నిధుల వేటకేనని తెలుస్తోంది. అయితే అందులో ఎంత వాస్తవం ఉందో తెలియాలి.

# ఎన్నికలవేళ సీఎం జగన్ వరాలు...



ఆంధ్ర ప్రగతి అమరావతి జనవరి 31: ఏపీ ఎన్నికల వేళ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ కొత్త వరాలిచ్చేందుకు సిద్ధమౌతున్నట్టు తెలుస్తోంది. ప్రభుత్వ ఉద్యోగులు, రైతులు, మహిళలు, నిరుద్యోగులు అందరికీ ఆమోదయోగ్యమైన నిర్ణయాలు తీసుకోవచ్చని సమాచారం.ఇవాళ జరిగే కేబినెట్ బేటీ అత్యంత కీలకం కానుంది. ఎన్నికల వేళ జరుగుతున్న మంత్రివర్గ సమావేశం కావడంతో ప్రాధాన్యత సంతరించుకుంది.

ఏపీ ఎన్నికల్లో మరోసారి అధికారం చేజిక్కించుకునేందుకు ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ తగిన కసరత్తు చేస్తున్నారు. ఇప్పటికే అభ్యర్ధుల్ని సమూలంగా మార్చేస్తున్నారు. మరోవైపు సిద్ధం పేరుతో రాష్ట్రవ్యాప్తంగా పర్యటనలు ప్రారంభించారు. అదే సమయంలో ఎన్నికల వేళ వరాలిచ్చేందుకు సిద్ధమౌతున్నారు. ముఖ్యంగా మహిళలు, రైతులు, నిరుద్యోగులు, ఉద్యోగుల విషయంలో కీలకమైన నిర్ణయాలు తీసుకోనున్నారని తెలుస్తోంది. 2019లో అధికారంలో వచ్చినప్పట్నించి సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇచ్చిన వైఎస్ జగన్ అదే మరోసారి అధికారాన్ని ఇస్తుందని నమ్ముతున్నారు. ఇవాళ జరిగే కేబినెట్ అందుకు కీలకం కానుంది.

ముఖ్యంగా తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల్లో అమల్లో ఉన్న మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంపై ప్రకటన చేసే అవకాశముంది. ఇప్పటికే ఈ అంశంపై ఆర్టీసీ అధికారులు ముఖ్యమంత్రి జగన్‌కు నివేదిక ఇచ్చారు. ఆర్ధిక భారం, నిర్వహణలో ఎదురౌతున్న కష్టాలపై నివేదికలో వివరాలున్నాయి. ఇక నిరుద్యోగులకు సంబంధించి డీఎస్సీ నోటిఫికేషన్‌కు గ్రీన్ సిగ్నల్ లభించింది. కేబినెట్‌లో ఆమోదించనున్నారు. మరోవైపు డిగ్రీ లెక్చరర్ పోస్టుల భర్తీకు నోటిఫికేషన్ జారీ చేసింది. ఇక ఉద్యోగులకు ఐఆర్ ప్రకటించవచ్చు.ఇక మెగా హౌసింగ్ స్కీంలో భాగంగా జగనన్న కాలనీల ప్రారంభోత్సవానికి ముహూర్తం ఖరారు కానుంది. ఇది కాకుండా రైతు భరోసా, సున్నా వడ్డీ రుణాలు, ఇన్‌పుట్ సబ్సిడీపై కేబినెట్ కీలక నిర్ణయాలు తీసుకోనుంది. ఫిబ్రవరి 5 నుంచి 9 వరకూ ఓట్ ఆన్ ఎక్కౌంట్ బడ్జెట్ సమావేశాలు జరగవచ్చు. వీటిపై కూడా ఇవాళ జరిగే కేబినెట్‌లో నిర్ణయం వెలువడనుంది. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల తరువాత ముఖ్యమంత్రి జగన్ సహా అంతా ఎన్నికల ప్రచారంలో పాల్గొననున్నారు.

# కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి ఉంటే కొదండరాం ను మంత్రిగా ప్రమాణం చేయించాలి

**- తెలంగాణ జన పరిషత్**

హైదరాబాద్)
కాంగ్రెస్ పార్టీకి గానీ రేవంత్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే కోదండరాం ను తక్షణమే మంత్రిగా నియమించాలి అని తెలంగాణ జన పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు వలిగొండ విజయరాజు పత్రిక ప్రకటనలో తెలిపారు.కోదండరామ్ ను ఎమ్మెల్యే కోటాలో కాకుండా వివాదంలో ఉన్న గవర్నర్ కోటాలో నియమించడం కాంగ్రెస్ కపట ప్రేమకు నిదర్శనం.గతంలోనే దాసోజు శ్రావణ్ ను బి ఆర్ యస్ ఎమ్మెల్సీగా ప్రదిపాదిస్తే రాజకీయ నాయకుడు అనే పేరుతో రాష్ట్ర గవర్నర్ తిరస్కరించారు దానిపై దాసోజు శ్రావణ్ హై కోర్టులో కేసు వేసిన విషయం కాంగ్రెస్ పార్టీకి మరియు ప్రభుత్వానికి తెలిసిన కోర్టు లో వివాదం ఉండగా అదే కోటాలో కోదండ రాం ను ఎమ్మెల్సీగా నియమించడంలో అంతర్యం ఏమిటో ఆలోచించాలి అన్నారు. జూనియర్ ను ఎమ్మెల్సీగా సాపిగా మండలికి పంపిన రేవంత్ ప్రభుత్వం ఉద్యమ కారుడైన కోదండ రాం ను వివాదంలో ఉన్న స్థానంలోకి నెట్టడం కాంగ్రెస్ పార్టీ మోసం కదా ?అంతే కాదు ఎన్నికల ముందు తెలంగాణ ఉద్యమకారులకు ఇండ్ల స్థలాలు ఇస్తామని చెప్పి ఇప్పుడు కేవలం జైలుకు వెళ్లిన వారికి మాత్రమే ఇస్తామనడం వల్ల కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఉద్యమకారులను మోసం చేస్తోందని అనుకోవచ్చు. తెలంగాణ ఉద్యమ కారుల పై కాంగ్రెస్ కపట ప్రేమ బహిర్గతం అయింది. కాంగ్రెస్ ఇప్పటికైనా కొదండరాం ను మంత్రిగా నియమించి ఆరునెలల కాలంలో ఎమ్మెల్సీ నియామ కానికి మార్గం సుముగం చేయాలి. గతంలో రాజశేఖర రెడ్డి ప్రభుత్వం హరీష్ రావు ను మంత్రిగా నియమించిన పద్ధతిలో కోదండరాం ను కాంగ్రెస్ ప్రభుత్వం మంత్రిగా చేసి తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలి అన్నారు.

# ప్రజాసమస్యలే ఎజెండా కావాలి !

బుధవారం 31-1-2024
పార్లమెంట్ సమావేశాలు ప్రారంభం అయ్యాయి. గురువారం అంటే ఫిబ్రవరి1న ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ ఈ ప్రభుత్వంలో చివరిది అంటే...మధ్యంతర బడ్జెట్ ప్రవేశ పెట్టబోతున్నారు. ఇదంతా షరా మామూలుగా జరిగే వ్యవహారమే. ఇందులో అద్భుతాలకు తావులేదు. కాబట్టి ప్రతిపక్షాలు గతానుభవాలను దృష్టి పెట్టుకుని పార్లమెంటులో వ్యూహాత్మకంగా నడచుకోవాలి. సమస్యలను ఎజెండాగా చేసుకుని ముందుకు సాగాలి. ఇవే చివరి సమావేశాలు కనుక..ఏయే అంశాలను చర్చించగలరో బిఎసిలో నిర్ణయిస్తారు. ఎన్నిరోజులు సమావేశాలు సాగుతాయో తెలుస్తుంది. అందువల్ల పార్లమెంట్ పరిధిలోనే చర్చించడం అన్న విద్యను విపక్షాలు అలవాటు చేసుకోవాలి. గందరగోళం సృష్టించడం, వాయిదాలు పడేలా చేయడం అన్నది అధికార పార్టీకే కలసివచ్చే అంశంగా చూడాలి. ఇకపోతే పదేళ్ల మోడీ పాలనలో ఏం అద్భుతాలు జరిగాయ న్నదే ఈ యేడు ప్రజలముందున్న ప్రధాన చర్చగా చూడాలి. ఇక దేశ రాజకీయాలను చూస్తే మోడీ తిరుగు లేని నేతగా ఎదిగారు. అటు దేశంలోనూ..ఇటు బిజెపిలోనూ ఆయనకు తిరుగులేదని నిరూపించుకున్నారు. కాంగ్రెస్‌తో జతకట్టి మోడీని ఢీకొంటామని సంచి భుజాన సంచీ వేసుకుని బయలుదేరిన నితీశ్ కుమార్ కూడా చాపచుట్టేశాడు. ఈ క్రమంలో ఇండియా కూటమిలో లుకలుకలు మొదలయ్యాయి. అధికార సాధనే లక్ష్యంగా రాజకీయ పక్షాలు ప్రాధాన్యమిస్తున్నాయని నితీశ్ కుమార్ నిరూపించారు. పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో 'ఇండియా' కూటమికి చెందిన దాదాపు 150 ఎంపీలను బహిష్కరించిన తరవాత ఇప్పుడు జరుగుతున్న బడ్జెట్ సమావేశాల్లో విపక్షాలు ప్రజా సమస్యల చర్చించడం ద్వారా తమ అస్తిత్వాన్ని కాపాడుకోవాలి. బరితెగించి గొడవ చేయడం ద్వారా సాధించేదేమీ లేదని గత సమావేశాల్లో నిరూపించు కున్నారు. ప్రజల పక్షాన సమస్యలను శాంతియుతంగా చర్చ చేయడం అలవాటు చేసుకుంటే మంచిది. అయోధ్యలో శ్రీరాముడికి ప్రాణప్రతిష్ఠ కార్యక్రమంతో దేశమంతా రామనామజపంతో పాటు మోడీ జపం మార్మోగింది. ప్రధానమంత్రి నరేంద్రమోదీ సైతం సార్వత్రక ఎన్నికల్లో భారీ మెజార్టీ సాధించి, మూడోసారి అధికారంలోకి ఎలా రావాలన్న విషయంపైనే కసరత్తు చేస్తున్నారు. అయోధ్యను బహిష్కరించడం ద్వారా విపక్షాలు ప్రజల్లో ఆదరణ కోల్పోయాయి. అయోధ్య అన్నది ప్రజల సెంటిమెంటుతో కూడుకున్న విషయం గా చూడాలి. అయోధ్యను బహిష్కరించడం ద్వారా మోడీ ప్రతిష్ట పెరిగిందే తప్ప తగ్గలేదు. దాదాపు ఐదు శతాబ్దాల సమస్యకు అదీ భారతీయుల సెంటిమెంటుతో ముడిపడివున్న సమస్యను చులకన చేయడం ద్వారా కాంగ్రెస్ తదితర పార్టీలో భారీతయుల దృష్టిలో చులకన అయ్యారు. దీనికితోడు వరుసగా చేస్తున్న వ్యాఖ్యలు, విమర్శలు కూడా ప్రజల్లో ఏహ్యభావాన్ని కలిగించాయి. రాముడి ప్రాణప్రతిష్ఠ మూలంగా ఏర్పడిన భావోద్వేగాలు అంతా ఇంతా కాదు. అయితే రాజకీయంగా దూసుకుపోతున్న మోడీ కేవలం సెంటిమెంటునే నమ్ముకోలేదు. ఎన్నికల్లో గెలవడం కోసం ఎత్తులు పై ఎత్తులు వేస్తూనే ఉన్నారు. ప్రతిపక్షాల ఐక్యతను దెబ్బగొట్టడంతో పాటు వాటిని కకావికలం చేయడంపైనే ప్రధాన దృష్టి సారించారు. గత కొద్ది రోజులుగా సంభవిస్తున్న పరిణామాలను బట్టి చూస్తే మోడీ వ్యూహం ఏమిటో అర్థమవుతుంది. గతంలో బిజెపి అనుసరించిన వ్యూహాలకు మోడీ, అమిత్ షాల గుప్పిట్లో ఉన్న బిజెపి అనుసరిస్తున్న వ్యూహాలకు తేడా గమనించాలి. వరుసగా మూడోసారి కూడా అధికారం లక్ష్యంగా వారి వ్యూహాలు ఉంటున్నాయి. మూడు ఉత్తరాది రాష్టాల్లో్ బీజేపీ ఘన విజయం సాధించడం, రామమందిర ప్రాణప్రతిష్ఠ కార్యక్రమంతో విపక్షాల్లో అయోమయం ఏర్పడింది. నితీశ్ కుమార్ వెనకడుగు వేయడానికి ఇదే ప్రధాన కారణంగా చెప్పుకోవాలి. బిహార్ నేత కర్పూరీ ఠాకూర్‌కు భారతరత్న ప్రకటించడం, నితీశ్‌ను ఎన్డీఏలో చేర్చుకోవడం వ్యూహాత్మకంగా జరిగింది. ఉత్తరాది రాష్ట్రాల్లో విజయం తర్వాత మోదీ దూకుడుగా వ్యవహరించి పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో ప్రతిపక్ష ఎంపీలందర్నీ గెంటేసి కీలకమైన బిల్లులను ఇష్టారాజ్యంగా ఆమోదించుకున్నారు. అయినా విపక్షాలు ఏమీ చేయలేకపోయారు. రాహుల్ పాదయాత్రతో ప్రజల్లో బాగా ఇమేజ్ సంపాదించానని సంతోషపడుతున్నారే తప్ప ప్రజల్లో ఉన్న సమస్యలపై చర్చించడం లేదు. తమ పదేళ్ల హయాంలో ఏమేం పనులు చేయలేక పోయామో.. మోడీ పాలనలో ఉన్న సమస్యలేమిటో నిజాయితీగా చర్చించడం లేదు. ఇకపోతే ఇండియా కూటమి నేతలు వివిధ అంశాలపై ప్రజలకు స్పష్టమైన నమ్మకాన్ని కలిగించలేకపోతున్నాయి. పార్లమెంట్ చివరి సమావేశాలు జరుగుతున్న సమయంలో విపక్షాలు ఐక్యతతో ప్రజల సమస్యలను ఏకరువు పెట్టగలగాలి. ప్రజలకు విశ్వాసం కలిగించగలగాలి. పార్లమెంటులో సమస్యలపై చర్చ చేయగలగాలి. సభను స్తంభింప చ ఏయడం అన్నది పాతపద్దతి. సంయమనంతో పార్లమెంట్ పద్దతుల్లో చర్చలకు దిగాలి. సమస్య ఏదైనా చర్చ జరిగేలా వ్యూహాత్మకంగా అడుగులు వేయాలి. మోడీని లక్ష్యంగా విమర్శలు చేయకుండా మోడీ అనుసరిస్తున్న విధానాలను చర్చ జరిగే కార్యక్రమాలకు పదను పెట్టాలి. అప్పుడే కొంతయినా కదలిక వస్తుంది. కేవలం మోడీని, మతాన్ని తిట్టిపోస్తే ఇంకెంతోకాలం ఈ దేశ ప్రజలు విపక్షాలను నమ్మకపోవచ్చు. అలాగని మోడీని నిలువరించలేమని భావించి ముందుకు సాగడం కూడా కష్టమే. ప్రజాస్వామ్యంలో ప్రజలు కూడా విజ్ఞతను ప్రదర్శిస్తారు. వారి మనసులు గెల్చుకునే అద్భుతాలు చేయగలమన్న నమ్మకం కలిగించిన వారిని ఆదరిస్తారు.

## విశాఖ సంసిధ్ ఇంటర్నేషనల్ స్కూల్లో సరికొత్త ఆలోచనలు రేకెత్తింపజేసిన సైన్స్ ఫేయిర్



విశాఖపట్నం, జనవరి 31:
విశాఖపట్నం బీహెచ్ఈఎల్ లోని సంసిధ్ ఇంటర్నేషనల్ స్కూల్లో గత మూడు రోజులపాటు జరిగిన కోరమాండల్ ఇంట్రా స్కూల్ సైన్స్ ఫెయిర్ చిన్నారులలో సరికొత్త ఆలోచనలను రేకెత్తింపచేసింది. విద్యార్థినీ విద్యార్థులు వినూత్న రీతిలో సూక్ష్మంగా రూపొందించిన వివిధ నమూనాలు, ప్రదర్శనయ్యాయి.ఎంతో ఉత్సాహంగా చిన్నారులు విభిన్న శ్రేణి ప్రాజెక్టుల ద్వారా తమ శాస్త్రీయ నైపుణ్యాన్ని ప్రదర్శించారు. ఆరోగ్యకరమైన పోటీ స్ఫూర్తిని పెంపొందిం. చడంతోపాటు సైన్స్ మరియు ఆవిష్కరణ పట్ల వారిలో సరికొత్త అభిరుచిని నెలపొందించడానికి ఈ కార్యక్రమం వేదికగా మారింది సంపూర్ణ విద్యతో పాటు సైన్స్ టెక్నాలజీ రంగాలను అన్వేషించడానికి విద్యార్థులను ప్రోత్సహించడంలో ఈ స్కూలు అగ్రస్థానంలో నిలుస్తున్నది.స్కూలు ప్రిన్సిపల్ శ్రీమతి జి భారతి, వైస్ ప్రిన్సిపల్ ఆర్ఎస్ శెట్టి నేతృత్వంలో కోఆర్డినేటర్ ఎం శ్రీనివాసరావు, ఇతరుల సమన్వయకర్తలు పర్యవేక్షించారు.

# తమన్నా ఫేట్ అతడి చేతిలో..!



ఇప్పుడు లస్ట్ స్టోరీస్ 2 కి భిన్నమైన కంటెంట్ తో తమన్నాకు కరణ్ అద్భుత అవకాశాన్ని అందిస్తున్నాడు. కరణ్ జోహార్ కొత్త %ాు% సిరీస్ కోసం తమన్నా భాటియాతో కలిసి తన డిజిటల్ కంటెంట్ వెంచర్‌లను విస్తరిస్తున్నాడు. చాలా మంది నటవారసులను తెరకు పరిచయం చేస్తూ వారి ఫేట్ ని డిసైడ్ చేస్తున్నాడు కరణ్ జోహార్. ఇప్పటివరకూ కరణ్ పరిచయం చేసిన డెబ్యూ నటీమణులు ఎవరూ ఫెయిల్ కాలేదు. కెరీర్ పరంగా అత్యున్నత స్థానంలో ఉన్న కనీసం పది పేర్లు సినీప్రియులు చెప్పగలరు. సీనియర్ కథానాయికల కెరీర్ లకు కూడా అతడు బిగ్ బూస్టర్ అని చెప్పాలి. ఇంతకుముందే లస్ట్ స్టోరీస్ 2 సిరీస్ లో తమన్నాకు ఆఫర్ ఇచ్చాడు కరణ్. ఆ సిరీస్ లో తమన్నా పెర్ఫామెన్సెస్, బెడ్ రూమ్ సన్నివేశాలు బ్లాస్ట్ అయ్యాయి. అది నిజానికి తమన్నాకు ఓటీటీ కెరీర్ లో గొప్ప మైలేజ్ ని ఇచ్చింది. ఆ తర్వాత మళ్లీ అదే తరహాలో ప్రయత్నించి తమన్నా కెరీర్ బండిని సజావుగా సాగిస్తోంది. ప్రస్తుతం షోల పరంగా క్షణం తీరిక లేకుండా బిజీ అయింది. ఇప్పుడు లస్ట్ స్టోరీస్ 2 కి భిన్నమైన కంటెంట్ తో తమన్నాకు కరణ్ అద్భుత అవకాశాన్ని అందిస్తున్నాడు. కరణ్ జోహార్ కొత్త %ాు% సిరీస్ కోసం తమన్నా భాటియాతో కలిసి తన డిజిటల్ కంటెంట్ వెంచర్‌లను విస్తరిస్తున్నాడు. స్టార్టప్ ప్రపంచంలో ప్రవేశించి సత్తా చాటాలనుకున్న ఇద్దరు మహిళల గురించి నాటకీయంగా సాగే కథతో ఒక వెబ్ సిరీస్ ని కరణ్ నిర్మిస్తున్నారు. ఈ సిరీస్ కి డా. అరోరాకి పేరుగాంచిన అర్చిత్ కుమార్ దర్శకత్వం వహిస్తున్నారు. మార్చి లేదా ఏప్రిల్‌లో చిత్రీకరణకు వెళుతుంది. ప్రస్తుతం రెండవ ప్రధాన పాత్రధారిని ఎంపిక చేయాల్సి ఉంది. కాఫీ విత్ కరణ్ తో కరణ్ అద్భుతంగా రాణిస్తున్నాడు. కరణ్ జోహార్ తన చాట్ షో 8వ సీజన్‌ను అందించాడు. అలాగే కరణ్ నిర్మిస్తున్న అనన్య పాండే తొలి %ాు% షో 'కాల్ మీ బే' చిత్రీకరణకు వెళ్లనుంది. ఇమ్రాన్ హష్మీ తో 'షోటైమ్'ని ప్లాన్ చేసాడు. ఇంతలోనే అతడు మిల్కీ వైట్ బ్యూటీ తమన్నా భాటియాతో ముందుకు సాగుతున్నాడు. తమన్నా భాటియా గత కొన్ని సంవత్సరాలుగా %ాు% లో అద్భుతంగా రాణిస్తోంది. ఇప్పటికే లస్ట్ స్టోరీస్ 2, జీ లే జరా, ఆఖ్రీ సచ్ వంటి ఓటీటీ ప్రాజెక్ట్‌లను చేసింది.

# ఇళయరాజాకు మోహన్‌బాబు పరామర్శ



ప్రముఖ సంగీత దర్శకుడు ఇళయరాజా కుమార్తె, గాయని భవతరణి (47) ఇటీవల కన్నుమూసిన విషయం తెలిసిందే. భవతరణి మృతి పట్ల సినీ ప్రముఖులతో పాటు రాజకీయ నాయకులు, ఇళయరాజా అభిమానులు ఆమెకు సంతాపం ప్రకటించారు. ఇక కూతురు పోయిందన్న బాధలో ఉన్న ఇళయరాజాను సినీ ప్రముఖులు కలిసి ఓదార్చుతున్నారు. తాజాగా టాలీవుడ్ సీనియర్ నటుడు మోహన్ బాబు కూడా సతీసమేతంగా వెళ్లి ఇళయరాజాను పరామర్శించి ధైర్యం చెప్పారు. భవతారణి ఇక లేదు అనే వార్త వినగానే నా హృదయం ముక్కలైంది. కుమార్తె మరణంతో విషాదంలో మునిగిపోయిన ఇళయరాజాకు అతని కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను. ఈ విషాద పరిస్థితులను తట్టుకునే శక్తిని ఇళయరాజాకు అతని కుటుంబానికి ఆ భగవంతుడు ప్రసాదించాలని ప్రార్థిస్తున్నాను అంటూ మోహన్ బాబు రాసుకోచ్చాడు.




# శ్రీవారిని దర్శించుకున్న ధనుష్


కలియుగ దైవం తిరుమల శ్రీవారిని ప్రముఖ కోలీవుడ్ నటుడు ధనుష్ దర్శించుకున్నారు. వీఐపీ నైవేద్య విరామ సమయంలో ధనుష్ స్వామివారి సేవలో పాల్గొన్నారు. టీటీడీ ఆలయ అధికారులు ధనుష్‌కు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం రంగనాయకుల మండపంలో పండితులు ఆశీర్వచనం చేసి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఇక ధనుష్ నటించిన తాజా చిత్రం కెప్టెన్ మిల్లర్. ఈ సినిమా సంక్రాంతి కానుకగా తమిళంలో విడుదలై మంచి విజయం అందుకుంది. ఇక తెలుగులో రిపబ్లిక్ డే కానుకగా ఈ సినిమా విడుదల కాగా ఇక్కడ కూడా పాజిటివ్ టాక్‌తో మంచి వసూళు రాబడుతుంది.

# గేమ్‌ఛేంజర్ విడుదలపై అస్పష్టత

## చెర్రీ అభిమానుల్ల నిరాశ

రామ్ చరణ్ ప్రధాన పాత్రలో ప్రముఖ దర్శకుడు శంకర్ తెరకెక్కిస్తున్న చిత్రం 'గేమ్ ఛేంజర్'సినిమాపై అభిమానులలో భారీగా అంచనాలు నెలకొన్నాయి. ప్రముఖ నిర్మాత దిల్ రాజు ఈ సినిమాను ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. ఈ సినిమా షూటింగ్ ఎప్పుడో మొదలైనా, రిలీజ్ విషయంలో ఇంకా ఓ క్లారిటీ రావడం లేదు. ఈ మూవీ ఎప్పుడెప్పుడు విడుదల అవుతుందా? అని మెగా అభిమానులతో పాటు సినీ ప్రియులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. అయితే, వారి ఆశలు ఇప్పట్లో నెరవేరేలా కనిపించడం లేదు.

కొద్ది వారాల క్రితం 'సలార్' సినిమా చూసేందుకు వచ్చిన నిర్మాత దిల్ రాజు 'గేమ్ ఛేంజర్' రిలీజ్ డేట్ లాక్ చేసినట్లు వెల్లడించారు. సెప్టెంబర్ 2024లో దీనిని ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్లు తెలిపారు. వినాయక చవితి కానుగా విడుదల చేస్తామని ప్రకటించారు. అయితే, తాజా పరిస్థితుల నేపథ్యంలో ఈ సినిమా ఆ డేట్ కు విడుదలయ్యే అవకాశం కనిపించడం లేదు. పవన్ కల్యాణ్ హీరోగా తెరకెక్కుతున్న ఓజిసినిమా సెప్టెంబర్ 27న విడుదల కాబోతోంది. ఈ నేపథ్యంలో 'గేమ్ ఛేంజర్' విడుదల వాయిదా పడే అవకాశం ఉన్నట్లు టాక్ వినిపిస్తోంది. దసరా కానుకగా ఈ సినిమాను విడుదల చేసే అవకాశం ఉన్నట్లు ఊహాగానాలు వినిపిస్తున్నాయి. అయితే, మేకర్స్ నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు. త్వరలోనే ఈ మూవీ రిలీజ్ పై వారి నుంచి ఓ ప్రకటన వచ్చే అవకాశం ఉంది.






# తగ్గేదేలే అంటున్న శ్రీలీల

వరుస హిట్‌లు ఫ్లాప్‌ల ప్రభావం వీళ్ల దూకుడుపై పడుతుంటుంది.కథానాయికల వేగం స్వల్పకాలికమైనది. వేగంగా ముందుకు సాగుతున్నట్టు అనిపిస్తుంది కానీ ఇంతలోనే స్లో అయిపోతుంటారు. వరుస హిట్‌లు ఫ్లాప్‌ల ప్రభావం వీళ్ల దూకుడుపై పడుతుంటుంది. దీనికి మరో కఠోర ఉదాహరణ శ్రీలీల. కొన్ని వరుస ఫ్లాపులతో శ్రీలీలపై ప్రతికూల ప్రభావం పడినట్టే కనిపిస్తోంది. గతంలో శ్రీలీల వైపు మొగ్గు చూపిన నిర్మాతలు ఇప్పుడు వెనక్కి తగ్గుతున్నారని ప్రచారం ఉంది. కొన్ని నెలల వ్యవధిలో శ్రీలీల ఫేట్ ఎంత వేగంగా మారిపోయిందో చూడటం చాలా నిరుత్సాహపరుస్తుంది. ముఖ్యంగా గుంటూరు కారం విడుదలైన తర్వాత పరిస్థితి తలకిందులైంది. వరుస సినిమాలకు కమిట్ అవుతున్న శ్రీలీల ఒక ముఖ్యమైన ప్రాజెక్ట్‌కు సంతకం చేసింది. ఈ చిత్రాన్ని ప్రముఖ బ్యానర్ తెరకెక్కించాల్సి ఉన్నా కానీ ఇంతలోనే శ్రీలీల విషయంలో ఆలోచిస్తున్నారని కథనాలొచ్చాయి. ఫ్లాప్ హీరోయిన్ తో సినిమా చేయడమా? అని ఆలోచిస్తున్నట్టు కథనాలొచ్చాయి. అయితే కెరీర్ గురించి శ్రీలీల అంతగా బెంగ పెట్టుకున్నట్టు కనిపించడం లేదు. తన పనేదో తాను చేసుకుపోతున్న ఈ బ్యూటీ ప్రతిభకు మాత్రం మచ్చ లేదు. ఈ భామ డ్యాన్సులు, నటన పరంగా ఇతరుల కంటే ఎక్కువ మార్కులు కొట్టేస్తోంది. దీంతో తన ధీమా తనకు ఉందని అంటోంది. అలాగే సోషల్ మీడియాల్లోను ఎక్కడా తగ్గేదేలే! అంటూ వరుస ఫోటోషూట్లను షేర్ చేస్తోంది. తాజాగా బ్లాక్ లెదర్ కోట్ లో శ్రీలీల ఫోజులు అంతర్జాలాన్ని షేక్ చేస్తున్నాయి. అమ్మడి కాన్ఫిడెన్స్ ఎంతమాత్రం తగ్గలేదంటూ అభిమానులు కాంప్లిమెంట్లు ఇచ్చేస్తున్నారు. కొన్నిటికి కాలమే సమాధానం.. ఆ టైమ్ కోసం శ్రీలీల ఇప్పుడు ఎదురు చూస్తోంది. మరోసారి ఒకే ఒక్క బ్లాక్ బస్టర్ తన దరికి వస్తే మళ్లీ సీన్ అంతా మారుతుందని శ్రీలీల భావిస్తోంది.

# బాలయ్య మూవీలో పోలీస్ ఆఫీసర్ గా ఊర్వశి రౌతేలా!



బాలీవుడ్ లో హాట్ బ్యూటీగా ఊర్వశి రౌతేలాకి మంచి క్రేజ్ ఉంది. హీరోయిన్ గా చేసినప్పటికీ, స్పెషల్ సాంగ్స్ ఆమెకి ఎక్కువగా గుర్తింపును తెచ్చిపెట్టాయి. ఒక సినిమాలో హీరోయిన్ ప్లేస్ లో కనిపిస్తే ఎంత పారితోషికం అందుకుంటుందో .. స్పెషల్ సాంగ్ లో సందడి చేయడానికి కూడా ఆమె అంతే పారితోషికాన్ని పుచ్చుకుంటుంది.అందువల్లనే ఊర్వశి స్పెషల్ సాంగ్స్ కి ఎక్కువగా ప్రాధాన్యతనిస్తూ వెళుతోంది. ఊర్వశి మంచి డాన్సర్ .. ఫిట్ నెస్ ఆమె సొంతం. హాట్ .. హాట్ గా అందాలను ఆరబోయడంలో ఎంతమాత్రం మొహమాటం లేకపోవడం ఆమె ప్రత్యేకత. తెలుగులో వాల్తేర్ వీరయ్య .. ఏజెంట్ ... బ్రో ... స్కంద సినిమాల్లోని స్పెషల్ సాంగ్స్ లో ఆమె యూత్ ను .. మాస్ ను ఊపేసింది. అలాంటి ఊర్వశి రౌతేలా బాలకృష్ణ – బాబీ కాంబినేషన్లోని సినిమాలో ఒక హీరోయిన్ గా కనిపించనుందనే టాక్ వినిపించింది. అది నిజమేననే విషయాన్ని ఆమెనే స్పష్టం చేసింది. ఈ సినిమాలో తాను పోలీస్ ఆఫీసర్ పాత్రలో కనిపించనున్నట్టుగా ఇన్ స్టా ద్వారా చెప్పింది. సితార బ్యానర్ పై నిర్మితమవుతున్న ఈ సినిమాకి తమన్ సంగీతాన్ని సమకూర్చుతున్నాడు.